
హైదరాబాద్ వార్త





# కొత్తభవనాలు.. నివాస గృహాలు ఎన్ని..!

**-ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ నిర్మాణాలపై హైడ్రా సర్వే**

**-నిర్మాణాలు చేపట్టే ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటన**

**-కూల్చివేతల సమయంలో ఇబ్బందిలేకుండా చర్యలకు వ్యూహం**



**హైదరాబాద్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలో హైడ్రా తన వ్యూహాన్ని మార్చుకుంది. చెరువులు ,ఎఫ్‌టిఎల్ ,బఫర్‌జోన్‌లపై సర్వే చేసి మార్క్ చేశాకే కూల్చివేతలకు దిగబోతుంది. ఇప్పటికే శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకుని నివసిస్తున్న వారి జోలికి వెళ్లనని ప్రకటించింది. కొత్తగా నిర్మించే ఇండ్ల కూల్చివేతలకు సంబంధించి బిల్డర్ల ద్వారా బాధితులకు నష్టపరిహారం ఇప్పించేలా అండగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. వందలో ఇద్దరు నష్టపోయినా 98మందికి మంచి జరుగుతుందనే ఉద్దేశంతో అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తుండగా హైడ్రా ఎప్పటికప్పుడు తన వ్యూహాలను మారుస్తూ అక్రమణదారుల అంచనాలను తలకిందకి చేస్తూ వీకెండ్‌లో నిర్మాణాలను నేలమట్టం చేస్తుంది. ప్రభుత్వ స్థలాలు, చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న కన్వెన్షన్ సెంటర్లు, షెడ్లతో పాటు చిన్నచిన్న గుడిసెలను ,భారీ భవనాల వరకు గంటల వ్యవధిలో కూల్చివేస్తుంది. ఈక్రమంలోనే రెండు రోజుల క్రితం కిందట కూల్చివేతల విషయం హైడ్రా కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎఫ్‌టిఎల్ , బఫర్‌జోన్‌లో కొత్తగా నిర్మించే నివాసాలు, నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చేస్తుంది. చిప్పటికే శాశ్వతంగా ఉంటున్న నివాసాల జోలికి హైడ్రా వెళ్లబోదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అలాగే ఎఫ్‌టిఎల్,బఫర్‌జోన్ల వివాదం ముదురుతున్న క్రమంలో ఇప్పటివరకు గుర్తించి అక్రమణలకు సంబంధించి రీసర్వే చేశాకే కూల్చివేతలు చేపట్టాలనే ఆలోచనతో హైడ్రా ఉన్నట్లు తెలుస్తుంది. అలాగే దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ చెరువులో కూల్చివేతలను చేపట్టిన హైడ్రా మొత్తం 28అనధికారిక విల్లాల్లో 14విల్లాలను నేలమట్టం చేసింది. మరో 18విల్లాల్లో కుటుంబాలు నివసిస్తుండగా వాటికి కూల్చివేతల నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే హైడ్రా కూల్చివేతలపై బాధితులకు సమగ్ర వివరణ ఇచ్చిన కమిషనర్ కత్వాచేరువు ఎఫ్‌టిఎల్ ,బఫర్‌జోన్ నిర్ధారణ కోసం రీసర్వే చేయించనున్నట్లు తెలుస్తుఒవంది. రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదలశాఖ సంయుక్తంగా వారం, పదిరోజుల్లో రీసర్వే చేసి ఎఫ్‌టిఎల్‌ను నిర్ధారిచాలని అప్పటివరకు ఎలాంటి నిర్మాణాల కూల్చివేత చేపట్టబోమని హామీ ఇచ్చినట్లు సమాచారం.

**క్షేత్రస్థాయిలో పర్యటనలు ..**

హైడ్రా కమిషనర్ ఆదేశాలతో నగరంలోని పలు చెరువుల్లో హైడ్రా అధికారులు సర్వే చేస్తున్నారు. ఈనేపథ్యంలో చెరువుల పరిసర ప్రాంతాలను పరిశీలించి రిపోర్టు తయారు చేస్తున్నారు. తాజాగా మీర్‌పేట్ పరిధిలోని చెరువుల్లో గతరెండు రోజులుగా రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారలు సర్వే చేస్తున్నారు. జిల్లేల్‌గూడలోని చందనచెరువు, మీర్‌పేట్‌లోని మంత్రాలయ చెరువు, పెద్దచెరువు, ఎప్‌టిఎల్,బఫర్‌జోన్ పరిధిలో వచ్చే నిర్మాణాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. అలాగే ఎఫ్‌టిఎల్‌లో వెలిసిన ఇండ్లకు మున్సిపల్ శాఖ నుంచి ఎన్ని అనుమతులు వచ్చాయి.. అనుమతులు లేకుండా నిర్మించిన ఇండ్లు..వెలిసిన వ్యాపార సముదాయాలను వేర్వేరుగా వివరాలు సేకరించి హైడ్రా అధికారులకు అందించనున్నట్లు తెలుస్తుంది.

## ట్యాంక్‌బండ్‌పై వినాయక నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**

గణేష్ ఉత్సవ కమిటీలకు హైకోర్టు శుభవార్త చెప్పింది. గణేష్ నిమజ్జనం అంటే హుస్సేన్‌సాగర్ గుర్తుకు వస్తుంది. ప్రతి ఏటా నగరం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చే వినాయకులు హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేస్తుంటారు. ఖైరతాబాద్ మహాగణపతి నుంచి వీధుల్లో ఏర్పాటు చేసే చిన్న బొజ్జ గణపయ్యలను కూడా సాగర్‌లో నిమజ్జనం చేస్తారు. కానీ..ఇప్పుడు ఆ సంప్రదాయానికి ఈసారి ఫుల్ స్టాప్ పడుతుందని భావించిన వేళ హైకోర్టు ఊరట నిచ్చింది. ఈ సంవత్సరం కూడా హుస్సేన్‌సాగర్‌లోనే వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసుకోవడానికి అనుమతించింది. పిటిషనర్ కోర్టు దిక్కరణపై ఆధారాలు చూపించలేకపోవడంతో ఈ మేరకు కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను తిరస్కరించింది రాష్ట్ర హైకోర్టు. గతంలో ఇచ్చిన ఆదేశాలు పాటించాలని హైకోర్టు సూచించింది. నిమజ్జనం చివరి సమయంలో ధిక్కరణ పిటిషన్ సరికాదని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది.



ఇదిలా ఉంటే..హైకోర్టు ఆదేశాలకు ముందు ట్యాంక్‌బండ్ మార్గంలో భారీగా ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. వినాయక నిమజ్జనానికి అనుమతి లేదని ఫ్లెక్సీలు పెట్టారు. హైకోర్టు ఆదేశాల మేరకు సాగర్‌లో విగ్రహాల నిమజ్జనానికి అనుమతి లేదని, జిహెచ్‌ఎంసి, హైదరాబాద్ పోలీసుల పేరిట ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే. .ఇప్పుడు హైకోర్టు ఆదేశాల మేరకు నిమజ్జనానికి అనుమతి లేదంటూ ఏర్పాటు చేసిన బ్యానర్లు తొలగించుతున్నారు అధికారులు

## గణనాథుని అనుగ్రహంతోనే మళ్ళీ సిపిగా తిరిగి వచ్చా : సిపి సివి ఆనంద్

**పంజగుట్ట, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** గణేష్ చతుర్థి రోజే హైదరాబాద్ పోలీసు కమీషనర్‌గా తిరిగి రావడం ఎంతో ఆనందంగా ఉందని, గణనాథుడి అనుగ్రహంతోనే తాను మళ్ళీ హైదరాబాద్ సీపీగా వచ్చానని అనుకుంటున్నానని సీవీ ఆనంద్ అన్నారు.హైదరాబాద్ పోలీసు కమీషనర్‌గా మళ్ళీ తిరిగి వస్తానని తాను ఊహించలేదన్నారు. మంగళవారం ఖైరతాబాద్ వినాయకుడిని సీపీ సీవీ ఆనంద్ దర్శించుకున్నారు. కమీషనర్‌కు పూర్ణకుంభంతో అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఖైరతాబాద్ బడా గణేష్ వద్ద సీవీ ఆనంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను డీసీపీగా ఉన్నప్పటినుండి ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినాయక ఉత్సవాలను పూర్తి చేశామని గుర్తు చేశారు. ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం గత ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా మధ్యాహ్నంలోపే పూర్తయ్యేలా చూస్తామని తెలిపారు.నిమజ్జనం చూసేందుకు లక్షలాదిమంది భక్తులు వస్తారని, అందుకు అనుగుణంగా ట్రాఫిక్‌ను సమన్వయం చేస్తూ ఎక్కడికక్కడ బందోబస్తు ఏర్పాటు చేయటం జరుగుతుందని వివరించారు.నిమజ్జనం విజయవంతానికి కమిటీ సభ్యులు,వివిధ శాఖల అధికా రులతో పాటు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



## మాతృమరణాలు సంభవించకుండా పటిష్ట చర్యలు చేపట్టండి

**-ప్రతిపిహెచ్‌సిలో అన్నిరకాల వైద్యపరీక్షలు నిర్వహించండి**

**-జిల్లా వైద్యాధికారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకట్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** జిల్లాలో మాతృమరణాలు జరగకుండా అవసరమైన జాగ్రతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందరింలో 2023-24 సంవత్సరంలో సంభవించిన మాతృమరణాలపై వైద్యాధికారులు , కమిటీ సభ్యులు మృతుల కుటుంబసభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైందని ప్రతి పిహెచ్‌సిలో గర్భిణీగా నమోదైనప్పటి నుంచి ఆమెకు నిర్వహించే వైద్యపరీక్షల వివరాలను ఎంపిపి కార్డులు నమోదు చేయాలన్నారు. గర్భిణీకి వైద్య సేవలు అందించే సమయంలో ప్రోటోకాల్ పాటించాలని, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న గర్భిణీలను ఆలస్యం చేయకుండా సరైన సమయంలో దగ్గరలో ఉన్న ఉన్నతస్థాయి ఆసుపత్రికి రిఫర్ చేసి రక్షించాలని సూచించారు. రక్తహీనతను ముందుగానే గుర్తించి అవగాహన కల్పించాలని, శిశు మరణాలపై కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 2023-24 సంవత్సరంలో జరిగిన మాతృ మరణాలన సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఆసుపత్రుల్లో డెలివరీ పాయింట్స్ వద్ద ఎక్కడైతే బ్లడ్‌బ్యాంక్ అవసరమో అక్కడ ఏర్పాటు చేయాలని ప్రతి కేంద్రంలో అన్ని సదుయాయాలు కల్పించాలన్నారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు, రెఫరల్ ఆసుపత్రిలో వైద్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈసమావేశంలో డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకట్, డిసిహెచ్‌ఎస్ రాజేంద్రనాథ్ , నోడల్ అధికారులు డాక్టర్ సుచిత, డాక్టర్ సాధియాబేగం, డాక్టర్ జయమాలిని పాల్గొన్నారు.

## హైడ్రా బాధితులకు ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం కేటాయించాలి

**-విద్యార్థుల రాజకీయ పార్టీ డిమాండ్**

**హైదరాబాద్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** హైడ్రా కూల్చివేతల్లో తమ నివాసాలను కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలని విద్యార్థుల రాజకీయ పార్టీ డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సున్నం చెర్వు బాధితులతో కలిసి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు యొచ్చు సునీల్ మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్లుగా చెరువుల సమీపంలో ఇళ్లను నిర్మించుకుని ఉంటున్న పేదల ఇళ్లను కూల్చివేస్తున్న ప్రభుత్వం వారికి ప్రత్యామ్నాయ మార్గాలని చూపించాలన్నారు. అందుకు వారి డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రియల్ ఎస్టేట్ మాఫియాను సహకరిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో సింఎ రేవంత్‌రెడ్డిని ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.



సున్నం చెరువు బాధితులతో కలిసి నినాదాలు చేస్తున్న పార్టీ నేతలు

ఈసందర్భంగా బాధితులతో కలిసి ప్రెస్‌క్లబ్ ఎదురుగా రోడ్డుపై బైటాయించే ప్రయత్నం చేయగా వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కమలాకర్, పాక నవీన్‌బాబు, మహిళా అధ్యక్షురాలు సాత్విక రెడ్డి, సాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## మారనున్న తెలంగాణ ట్రాఫిక్ పోలీసుల టోపీలు



**ఉప్పల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** తెలంగాణ పోలీసులు తలపై భారంగా మారిన టోపీలకు అధికారులు చరమగీతం పాడనున్నారు. తెలంగాణలో ప్రస్తుతం ట్రాఫిక్ పోలీసులు పెట్టుకుంటున్న టోపీలు అధిక బరువు కారణంగా ఇబ్బందులు రావడంతో వాటిని తొలగించి కొత్త వాటిని ప్రవేశపెట్టారు. ఈ మేరకు రాచకొండ పరిధిలోని పలువురు పోలీసులకు వీటిని అందజేశారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్ జరిగిన కార్యక్రమంలో సిఐ లక్ష్మి మాధవి మంగళవారం వీటిని సిబ్బందికి అందజేశారు. ప్రస్తుతం ట్రాఫిక్ పోలీసులు వాడుతున్న టోపీ సుమారు 300 గ్రాముల బరువు ఉండగా, కొత్త టోపి 200 గ్రాముల లోపే ఉంటుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే కర్నాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో అమలు చేస్తున్న తక్కువ బరువు ఉన్న టోపీలను తెలంగాణలో కూడా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. తక్కువ బరువుతో పాటు, వర్షానికి, ఎండ వేడికి ఇబ్బంది లేకుండా వీటిని తయారు చేశారని అధికారులు తెలిపారు. తెలంగాణలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లకు వీటిని పంపించారని, ప్రస్తుతం కొత్తగా బదిలీపై వచ్చిన వారికి అందజేశామని, త్వరలో అందరికి వీటిని ఇస్తామని అధికారులు తెలిపారు.

## పెత్తందారీల గుండెల్లో వీరస్వప్నం చాకలి ఐలమ్మ

**- డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు**



చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పుష్పాంజలితో నివాళులర్పిస్తున్న డా. వకుళాభరణంకృష్ణమోహన్‌రావు, దైవజ్ఞశర్మ తదితర రజక నాయకులు

**నాంపల్లి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** పెత్తందారీ వ్యవస్థను ఎదిరించి చీల్చిచెండాడి ప్రజల్లో చైతన్యజ్వాలరగిల్చిన వీరస్వప్నం చాకలి ఐలమ్మ అని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ పూర్వ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. అలనాటి సమాజంలో పెత్తందార్లు ప్రజలపై చేస్తున్న ఆగడాలను ఎదురొడ్డి నిలబడి పోరాడి నిలువరించిన గొప్ప మహిళామణి చిట్యాల ఐలమ్మ అని శ్లాఘించారు.ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని వకుళాభరణం దైవజ్ఞ శర్మ, పలువురు రజక అభివృద్ధి సంస్థ నాయకులతో కలిసి ఆమె విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి ఘననివాళులర్పించి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలైన ఐలమ్మ ధైర్యసాహసాలను కొనియాడారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆశావర్కర్ల ధర్నా

**అత్తాపూర్ సెప్టెంబర్10,ప్రభాతవార్త :** గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్ బిల్లులు రిప్లై బిల్లులు రాలేదని పలువురు ఆశావర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి డిఎంహెచ్‌ఓ ఆఫీస్ దగ్గర ఆశావర్కర్లు ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్ బిల్లులు ,రిప్లై బిల్లులు రాలేదని అడుగుతే కమిషనర్ ఆఫీస్ నుంచి రాలేదని డిఎంహెచ్‌ఓ చెబుతున్నారని ఆశావర్కర్ల అందరూ కలిసి కమిషనర్ దగ్గర నుంచి డాటా తీసుకుంటే మాకు సర్వే కంటే ఒక నెల ముందే అకౌంట్‌లోకి బడ్జెట్ రిలీజ్ చేశారని కానీ తమ మాత్రం చెల్లించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.మాకు తగిన న్యాయం చేయాలంటూ ఆశావర్కర్లు డిమాండ్ చేశారు.మాకు పని తగ వేతనాలు కూడా సరిగా లేవని కొత్తగా బిసిజి సర్వే చేయాలంటున్నారని దానికి కూడా అమౌంటు లేదని కంటి వెలుగు సంబంధించిన బిల్లును కూడా రాలేదని వాపోయారు.మాకు తగిన న్యాయం చేయాలని లేకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆశావర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కవిత, తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట్‌లో డ్రగ్స్ పట్టివేత..

**-ఇద్దరు అరెస్ట్.. 5 గ్రాముల డ్రగ్స్ స్వాధీనం..**

**సంజీవ్‌రెడ్డి నగర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

ఎండీఎంఏ డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరిని జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ బృందం అరెస్టు చేసింది. డీటీఎఫ్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఆర్ నగర్, కెపిహెచ్‌బికి చెందిన రావిశెట్టి సత్య శివకుమార్, చిక్కుల జ్యోతికిరణ్ ద్విచక్ర వాహనంలో ఎండీఎంఏ డ్రగ్స్‌ను తీసుకొని వినియోగదారులకు ఇవ్వడానికి వెళ్తుండగా డీటీఎఫ్ టీమ్ సీఐ శిరీష, నహీమోద్దీన్, చంద్రశేఖర్, క్యాయామోద్దీన్, మౌనిక, నరేష్, హీరాలాల్ పక్కా సమాచారంతో బల్కంపేటలో వీరిని తనిఖీ చేసి, 5 గ్రాముల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్‌తో పట్టుబడిన ఇద్దరిని విచారించగా కారంశెట్టి వెంకటసాయి దిలీప్ అనే వ్యక్తి ఆయన చెప్పిన వ్యక్తులకు డ్రగ్స్ ఇచ్చి వస్తే మాకు కొంత సొమ్మును ఇస్తాడని విచారణలో వెల్లడించారు. ఆ వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. డ్రగ్స్ పట్టుకున్న సీఐ శిరీష టీమ్‌ను, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్‌రెడ్డిలు అభినందించారు.

## ఉప్పల్‌లో కటకటపాలైన నకిలీ వైద్యుడు

**ఉప్పల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** ల్యాబ్ టెక్నిషియన్ కోర్సు చదివి ఎంబిబిఎస్ డాక్టర్ అవతారం ఎత్తిన ఒక నకిలీ వైద్యుడిని ఎస్ఒటి పోలీసులు పట్టుకుని ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. వైద్య ఆరోగ్య శాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా వైద్యం చేస్తున్న పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. చౌటుప్పల్, లింగోజిగూడెంకు చెందిన కొయ్యలగూడెం బిక్షపతి బతుకుదెరువు కోసం పీర్జాదిగూడ బాలాజీనగర్‌కు వచ్చి నివాసం ఉంటున్నాడు. ఉప్పల్ బీరప్పగడ్డ హనుమాన్ ఆలయం వద్ద ఒక దుకాణం అద్దెకు తీసుకుని అందులో ఎంబిబిఎస్ డాక్టర్‌గా పేర్కొంటూ మణికంఠ పాలీ క్లీనిక్ పేరుతో గత ఐదేళ్లుగా వైద్యం చేస్తున్నాడు. అయితే ల్యాబ్ టెక్నిషియన్ కోర్సు చేసి వైద్యుడి అవతారం ఎత్తి అర్హత లేకుండా అమాయకులకు వైద్యం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. దీంతో దీనిపై ఫిర్యాదులు రావడంతో ఎస్ఒటి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎఎస్ఐ మల్లేష్ తన సిబ్బందితో క్లినిక్‌పై దాడులు నిర్వహించి అతనిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు అతనిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఫిలింనగర్‌లో దారి కాచి దోపిడీ..

**పంజగుట్ట, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** నిర్జన ప్రదేశంలో దారికాచి బెదిరించి నగదు, వస్తువులను దోచుకుని పరారైన సంఘటన ఫిలింనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం.యూపీకి చెందిన జంఖాలాల్ షేక్‌పేట నాలా వద్ద ఓ భవంతి నిర్మాణంలో మేస్త్రీగా పనిచేస్తున్నాడు. వర్క్ అయిపోయిన తర్వాత ఇంటికి వెళుతుండగా ఓ ఆగంతకుడు బైక్‌పై వచ్చి బెదిరించి బృందావన్ కాలనీ ప్రాంతంలోని నిర్జన ప్రదేశానికి తీసుకు వెళ్ళాడు. అక్కడ తన వద్ద ఉన్న ఆయుధంతో బెదిరించడంతో జంఖాలాల్ తన వద్ద ఉన్న నగదు, సెల్‌ఫోన్, ఎంటిఎం కార్డులను అతనికి ఇచ్చేశాడు. వెంటనే జంఖాలాల్ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## మహేష్ కుమార్ గౌడ్‌ను అభినందించిన రమేష్



టీపీసీసీ నూతన అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని కల్సి అభినందిస్తున్న నగర కాంగ్రెస్ నాయకులు గౌరపల్లి రమేష్.

**బేగంపేట సెప్టెంబరు 10,ప్రభాతవార్త**

తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మంగళవారం నగర కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌరపల్లి రమేష్ కల్సి శుభాకాంక్షలు తెలియజేసారు.ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మహేష్ కుమార్ గౌడ్ ని కల్సిన రమేష్ ముందుగా శాలువా,బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేసారు.మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాష్ట్రంలో పీసీసీ నూతన జవ సత్వాలతో దూసుకెళ్తుందని,రమేష్ ఆశాభావం వ్యక్తం చేసారు.మహేష్ కుమార్ గౌడ్‌ను కల్సి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో రమేష్ తో పాటు దర్గ కరుణాకర్ మాదిగ తదితరులు ఉన్నారు.

## కులగణనపై హైకోర్టు తీర్పు హర్షణీయం

**-బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ**



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త:**

కులగణనపై హైకోర్టులో తాను వేసిన పిటిషన్‌పై విచారణ చేసి మూడునెలల్లో కులగణన చేయాలని హైకోర్టు ఆదేశాలివ్వడం హర్షనీయమని బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అన్నారు. ఈమేరకు మంగళవారం విద్యానగర్ లోని బిసిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019లో పటిషన్ వేసినప్పటికీ నాటి కెసిఆర్ ప్రభుత్వం కౌంటర్ పిటిషన్ వేయుండా 4ఏళ్లు సాంకేతిక కారణాలతో తొక్కిపెట్టిందన్నారు. అయినప్పటికీ మొక్కవోని దీక్షతో పోరాటం చేసి ఈఉత్తర్వులను పొందడం జరిగిదన్నారు. కాంగ్రెస్ మెనిఫెస్టోలో ప్రకటించిన కులగణన అంశంపై అనుకూలత లేని నాయకులకు కోర్టు ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రభుత్వం కోర్టు తీర్పును తక్షణమే అమలు చేసి జిఏడీ ఆధ్వర్యంలో అన్ని విభాగాల అధికారులతో 15రోజుల్లో శిక్షణ నిర్వహించి నెలరోజుల గడువులో సమగ్ర కులగణన చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కులగణన అనంతరం మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించి ఆతర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు జిల్లపల్లి అంజి, పి.సతీష్, హేమంత్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తోళ్ళ కార్ఖానా ప్రభుత్వ భూమిని పరిరక్షించండి : డిప్యూటీ కలెక్టర్‌కు బిజెపి వినతి

**అల్వాల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** తోళ్ళ ఖార్కానా ప్రభుత్వ భూమి పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నేతలు డిప్యూటీ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. మంగళవారం అల్వాల్ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన డిప్యూటీ కలెక్టర్ విజయేందర్ రెడ్డిని జిల్లా బిజెపి సీనియర్ నేత దండుగుల వెంకటేష్ ఆధ్వర్యంలో కలవడం జరిగింది. తోళ్ళ ఖార్కానా భూమి ఆబాధి భూమిగా ప్రభుత్వ రికార్డులు స్పష్టం చేస్తున్నాయని వివరించారు. సంబంధిత భూమిలో గతంలో ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించారని వివరించారు. ప్రైవేటు వ్యక్తులు భూమిని సొంతం చేసుకోవడానికి ప్రయత్నాలు ఇప్పటికి చేస్తున్నారని తెలిపారు. తక్షణం భూమిలో ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాలుతో పాటుగా ఇతర ప్రభుత్వ విభాగాలు కొలువు తీరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ భూమి రక్షణకు కట్టుబడి ఉన్నామని ఎటువంటి భయాందోళనలు అవసరం లేదని డిప్యూటీ కలెక్టర్ హామీ ఇచ్చారని దండుగుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మల్లిఖార్జున్ యాదవ్ ఇతరులు పాల్గొన్నారు.

## చంద్రిక గ్రంధ మండలి నూతన కార్యవర్గం

**చార్మినార్,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**

చంద్రిక గ్రంధ మండలి అధ్యక్షులుగా పాతబస్తీ శాలిబండ ప్రభుత్వ బాలకోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) గా పని చేస్తున్న డాక్టర్.ఎస్.విజయ్ భాస్కర్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్.ఎస్.విజయ్ భాస్కర్ మాట్లాడుతూ కొంత మంది కవులు,రచయితలు తమసాహిత్యంను ప్రచురించకుండా ఆర్ధిక ఇబ్బందులతో సతమవుతున్నారని వారి రచనలను చంద్రిక మండలి ద్వారా ప్రచురిస్తామని తెలిపారు. కాగా చంద్రిక గ్రంధ మండలి ఉపాధ్యక్షులుగా జె.నర్సింహ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా డాక్టర్.వేముల నారాయణ, సంయుక్త కార్యదర్శిగా రఘు,కోశాధికారిగా వి.గాయత్రి, సలహదారులుగా ప్రముఖ సాహితీవేత్త,ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఎస్వీ రామారావు,న్యాయ సలహాదారులుగా హైకోర్టు న్యాయవాది జి.ఉమారాణిలు నియమితులయ్యారని డాక్టర్ విజయ్ భాస్కర్ తెలియజేశారు.

## వరద ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్



వరద నీరు ఉన్న ప్రాంతాలలో పర్యటిస్తున్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి,అధికారులు

**మైలార్‌దేవ్‌పల్లి,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ,బాలాజీ నగర్ బస్తీలలో వరద నీరు ఉన్న ప్రాంతాలను సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పలు ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు.ఆకాల వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు,వరద నీరు ఉన్న ప్రాంతాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్బంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బస్తీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హన్మంత్ రెడ్డి,మాలతీ అరుణ్ రాజు,సందీప్, లావణ్య,శారద,జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్ అధికారులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మకు నివాళులర్పింస్తున్న నాయకులు



చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆమనగల్లులో స్థానిక రజకసంఘం ప్రతినిధులతో కలిసి చాకలి ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న ఎంపీడీఓ మాధురి కుసుమ



ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రజాసంఘాలు, రజక సంఘం నాయకులు



మంబాపూర్‌లో ఐలమ్మ వర్ధంతి వేడుకలలో పాల్గొన్న దృశ్యం



మేడ్చల్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రజక సంఘం నాయకులు



చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

# ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**మాడ్గుల, సెపెంబర్10, ప్రభాతవార్త:-** భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్పూత్తితో ముందుకు సాగలని మాజీ జడ్పీటీసీ సభ్యులు పగడాల రవితేజ అన్నారు.మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామ పంచాయితీలో రజక సంఘం ఆధ్యర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు శంకర్,బొడ్డు యాదయ్య,కొండయ్య ,నరేష్, వెంకట నారి,శ్రీనివాస్‌గౌడ్,దళపతిగౌడ్,శివకుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో..**

**షాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరగని పోరాటం చేసిన అమరజీవి చాకలి ఐలమ్మ అని రజక సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం చంద్రయ్య, బీసీసేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ అన్నారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు తమ్మలి రవీందర్, అస్మత్‌పాష, రాము, రాహుల్‌గుప్తా, ఆశోక్, రమేష్, నర్సింలు, కార్తీక్, రవి తదితరులు ఉన్నారు.

**మండల కేంద్రంలో**

చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....భూస్వాములపై పోరాటం చేసి, దున్నే వాడిదే భూమి అని కొట్లాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా రజక సంఘం జేఏసీ అధ్యక్షులు గడ్డం చంద్రయ్య, బీసీసేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్, ప్రజాచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నర్సింలు, స్వచ్ఛభారత్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీజేపీ మండల అధ్యక్షులు కిరణ్, ఎంపీటీసీ ఆశోక్, నాయకులు రాహుల్, రవి, సురేష్, రమేష్, అస్మత్‌పాషా, అక్తర్‌పాషా, మధు తదితరులు ఉన్నారు.

**ఆమనగల్లు మండలంలో...**

**ఆమనగల్లు, సెప్టెంబర్10, ప్రభాతవార్త:** భూమి, భుక్తి, వెట్టిచాకరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన వీరత్వ పోరాటం అన్ని తరాలకు ఆదర్శనీమని ఎంపీడీఓ మాధురి కుసుమ అన్నారు. ఆమనగల్లు రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి స్థానిక ఎంపీడీఓ మాధురి కుసుమ, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము ముఖ్య అతిథిగా హాజరై నిర్వహకులతో కలిసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నాగిళ్ళ బుచ్చయ్య, తిరుపతయ్య, యాదగిరి, అయోధ్య, యాదయ్య, రమేశ్, రమేశ్ తదితరులు ఉన్నారు.

**మేడ్చల్‌లో...**

**మేడ్చల్, సెప్టెంబర్ 10. ప్రభాతవార్త :** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మేడ్చల్‌లో మంగళవారం రజక సంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణం, గుండ్లపోచంపల్లి, శ్రీరంగవరం గ్రామాల్లో ఆమె విగ్రహానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘాల జేఏసీ చైర్మన్ పంజగారి అంజనేయులు, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నరహరి, నాయకులు శ్రీనివాస్, వెంకటయ్య, రమేష్, కోటయ్య, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్ మండలంలో...**

**కడ్తాల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** తొలితరం భూపోరాట ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మకు కడ్తాల్ మండల రజక సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, నాయకులు నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమి,భుక్తికోసం జ్వలించిన నిప్పుకణిక అని, తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత అని కీర్తించారు. కార్యక్రమంలో గూడూరు భాస్కర్‌రెడ్డి, మంగళపల్లి నరసింహ, బొల్లం నరేష్, రజక సంఘం నాయకులు వెంకటయ్య, సోమరాజు, శేఖర్, కరుణాకర్, బాల్‌రాజ్, గిరి, శంకర్, మధు పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో..**

**పెద్దేముల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** దొరల పెత్తనాన్ని ఎదురించి రజాకార్లను తరమికొట్టిన వీరవనిత, దొరల గడిలను గడగడలాడించినవిప్లవమూర్తి చాకలి ఐలమ్మ అని మాజీ యంపిటిసి యాలటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసోషల్ వర్కర్ కె.వెంకటయ్య, చాకలి దత్తు,మొండి బాలప్ప, తెరువటి నర్సిములు, చాకలి రాజు. సిఎచ్.చంద్రయ్య, సిహెచ్.నాగేష్, టి.యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

**కొడంగల్ పట్టణంలో...**

**కొడంగల్ రూరల్, సెప్టెంబరు 10:** చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ప్రజాసంఘాలు, రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజాకర్లు, దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఐలమ్మ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణ, చంద్రప్ప, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు ముత్యప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోషాధికారి రవి, ఉపాధ్యక్షురాలు వెంకటమ్మ, హస్నాబాద్ వెంకటయ్య, తుంకిమెట్ల అంజయ్య, ఆర్.శంకర్, చాకలి శ్రీను, నాగరాజు, మహేశ్, అంజి, రఘు, విష్ణుతేజ, నరేందర్, బాలమణి, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రమేశ్‌బాబు, ఉద్యమకారుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యావికాస్‌పై రాజకీయాలు తగవు : దివంగత మంత్రి తనయుడు రాకేష్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

న్యాయస్థానం పరిధిలో ఉన్న విద్యావికాస్ ఆస్తులపై రాజకీయాలు చేయడం తగదని దివంగత మంత్రి ఎం.చంద్రశేఖర్ తనయుడు ఎం.రాకేష్ వ్యాఖ్యానించారు. తన పెద్ద నాన్న మాజీ మంత్రి ఎం.మాణిక్‌రావు వర్ధంతిలో విద్యావికాస్ ఆస్తులపై కొంతమంది మాట్లాడటం శోచనీయమని అన్నారు. తాండూరులో మంగళవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో విద్యావికాస్ ట్రస్ట్ ప్రతినిధులు ఎం.రాకేష్, ఉత్తమ్‌చంద్, మాజీ జడ్పీటీసీ ధారాసింగ్ మాట్లాడారు. 1972లో దెక్కన్ పార్టరీస్ ప్రైవేట్ లిమిటెడ్ భూములను మాణిక్‌రావు కోర్టు ద్వారా కొనుగోలు చేసి విద్యావికాస్ సమితి, ట్రస్ట్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అప్పటికీ మాణిక్‌రావు రెండో వివాహం కాలేదన్నారు. 1993 తర్వాత ఆయన రెండో భార్య శశిప్రభ తెరపైకి వచ్చి విద్యావికాస్ ఆస్తులపై కన్నేశారని విమర్శించారు. 1993లో ఐదు ఎకరాల భూములను 16 ప్లాట్లుగా విభజించి విక్రయించగా వచ్చిన డబ్బులను ఎక్కడ ఖర్చు చేశారని వారు ప్రశ్నించారు. 1995-96లో అంతారం వద్ద విద్యావికాస్‌కు చెందిన 5 ఎకరాలను కొనుగోలు చేసిన వ్యక్తులే ఈరోజు వ్యాఖ్యానాలు చేయడం విడ్డూరంగా ఉందని రాకేష్ మండిపడ్డారు. తమ పెద్దనాన్న 2011-12లో అనారోగ్యం బారినపడితే ఆయన మానసిక పరిస్థితి బాగాలేదని వైద్యులచే సర్టిఫికేట్ పొంది ఆస్తులపై కన్నేశారని అన్నారు. మౌనంగా ఉన్నామని తమ కుటుంబం జోలికి వస్తే బాగుండదని ఆయన హెచ్చరించారు. ట్రస్ట్‌కు చెందిన ఐదెకరాల భూములు కొనుగోలు చేసిన ఓ మున్సిపల్ మాజీ చైర్మన్ పదేపదే నీతులు వల్లెవేయడం సిగ్గు చేటని ధారాసింగ్, ఉత్తమ్ మండిపడ్డారు. 1994లో విద్యావికాస్ ట్రస్ట్‌ను పునర్విభజించి అదనంగా మరో నలుగురు ప్రముఖులను సభ్యులుగా నియమించారని గుర్తు చేశారు. తమను ట్రస్ట్ నుంచి తొలగించేందుకు శశిప్రభ చేసిన ఎత్తులను కోర్టు ద్వారా ఎదుర్కొన్నామని తెలిపారు. ఆస్తులను రక్షించేందుకు తాము ఎల్లవేళలా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. గతంలో అనేక దఫాలుగా గొడవలు జరిగాయని, అప్పట్లో ఈ వ్యక్తులెవరూ కనిపించలేదని మండిపడ్డారు. తమ ప్రాణాలకు తెగించి ఆస్తులు కాపాడుకుంటున్నామని, కేవలం మాణిక్‌రావు జయంతి, వర్ధంతికి వచ్చి ఆస్తులపై వ్యాఖ్యానాలు చేయడం శోచనీయమని అన్నారు.



మాట్లాడుతున్న ట్రస్ట్ సభ్యులు.

## 15న మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యతల స్వీకరణ

**గాంధీభవన్‌కు భారీగా తరలిరావాలని బాలగౌని బాలరాజ్‌గౌడ్ పిలుపు**



పిసిసి నూతన అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యతల స్వీకారం ఏర్పాట్లపై మాట్లాడుతున్న బాల్‌రాజ్‌గౌడ్,చిత్రంలో ఎలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**

పిసిసి నూతన అధ్యక్షుడుగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ ఈనెల 15న గాంధీభవన్‌లో బాధ్యతలు స్వీకరిస్తారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజుగౌడ్ పిలుపు నిచ్చారు. మంగళవారం చిక్కడపల్లిలోని గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.30 ఏళ్ల తర్వాత బహుజన జాతికి చెందిన మహేష్ కుమార్‌గౌడ్‌కు పిసిసి అధ్యక్ష పదవి అప్పగించడం హర్షనీయమని అన్నారు. ఆ పదవి అప్పగించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జునా ఖర్గే, పార్టీ జాతీయ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహేష్‌కుమార్‌గౌడ్‌కు అధ్యక్షపదవి అప్పగించడం వల్ల బలహీనవర్గాల వారికి సంపూర్ణ న్యాయం జరిగిందన్నారు. త్వరలో అన్ని గౌడ సంఘాలు సమిష్టిగా ఒకే వేధికపై మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఘన సన్మానం నిర్వహిస్తామన్నారు. అలాగే మూడు నెలల్లో కుల గణన చేపట్టాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగౌని వెంకటేష్‌గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్, పోతగాని ఐలన్నగౌడ్ పాల్గొన్నారు.

## జల మండలి మేనేజర్‌కు ఘన స్వాగతం పలికిన నాయకులు



మణికొండ జలమండలి మేనేజర్‌గా బాధ్యతలు తీసుకున్న రామకృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి తదితరులు.

**నార్సింగి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపల్ జలమండలి మేనేజర్‌గా మంగళవారం రామకృష్ణారెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి తదితరులు మేనేజర్‌కు ఘన స్వాగతం పలికారు. ఆయనను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు మంచినీటి ఇబ్బందులు పడకుండా అంకిత భావంతో విధులు నిర్వహిస్తానని తెలిపారు. ప్రజలు మంచినీటి సరఫరా విషయంలో ఎక్కడ ఇబ్బందులు తలెత్తినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు సైతం మీ దృష్టికి వచ్చిన మంచినీటి సమస్యలు నేరుగా నాకు తెలుపాలని వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానని స్పష్టం చేశారు. జల మండలి నుంచి నీటిని వాడుకుంటున్న ప్రజలు స్వచ్ఛందంగా బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల మండలి జిఎం మహేందర్ నాయక్, డిజిఎం మహేష్‌రావ్, సీనియర్ కాంగ్రెస్ నేత బుద్దోలు శ్రీరాములు,మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బీరప్ప, కౌన్సిలర్ వసంత్ చౌహాన్, నాయకులు ఏర్పుల కుమార్,శ్రవణ్, గంగాధర్,ఆరిఫ్,రాజేష్,శివరామిరెడ్డి పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం విరాళాలు సేకరించిన ఫిలిం ఫెడరేషన్ సభ్యులు

**నార్సింగి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రెండు తెలుగు రాష్ట్రాలలో వేలాది మంది ప్రజలు వరద ముంపుకు లోనై అవస్థలు పడుతున్నారు. ఈ సమయంలో మానవతా దృక్పథంతో బాధితులకు ఆపన్న హస్తం అందించాలన్న సదుద్దేశంతో తెలుగు ఫిలీం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రతినిధుల బృందం విరాళాల సేకరణ చేపట్టింది. ఫెడ్రేషన్ సభ్యులు కొంతమంది కలిసి మంగళవారం షూటింగ్‌ల లొకేషన్‌లకు వెళ్లి ఫైట్ మాస్టర్స్ రామ్‌లక్ష్మణ్, డైరెక్టర్లు మారుతీ, బాబిలను కలిశారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో మనసున్న ప్రతీ ఒక్కరూ బాధితులకు అండగా నిలువాల్సిన అవసరం ఉందని, డైరెక్టర్లు బాబి,మారుతీలు పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు బాధిత ప్రజలను ఆదుకుంటున్న తీరు చాలా బాగుందని, ఉడతా భక్తిగా మనవంతు సహకారం అందించాల్సిన బాధ్యత మనపై ఉందని అభిప్రాయపడ్డారు. మరింత మంది సభ్యులు ముందుకు వచ్చి ఇష్టపూర్వకంగా వరద బాధితులకు విరాళాలు ఇవ్వవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు చిత్రపురి కాలనీ ప్రతినిధులు, తెలుగు ఫిలీం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో డివైడర్‌ను ఢీకొట్టిన యువకుడు

**పంజగుట్ట,సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** పూటుగా మద్యం సేవించిన ఓ యువకుడు ఖరీదైన కారులో అతివేగంగా కారు నడుపుతూ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన సంఘటన ఫిలింనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నగరానికి చెందిన అనిల్‌రెడ్డి అనే సంపన్న కుటుంబానికి చెందిన యువకుడు జూబ్లీ హిల్స్ రోడ్డు నంబర్ 92లో అతివేగంగా వెళుతూ డివైడర్‌ను ఢీకొట్టడం జరిగింది. మద్యం సేవవించడంతో పాటు అతివేగంగా కారు నడపడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో ఖరీదైన బెంజ్ కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమవడమే కాకుండా డివైడర్ పూర్తిగా ధ్వంసమైంది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి స్వల్పంగా గాయపడ్డ అనిల్‌రెడ్డి మద్యం సేవంచి ఉన్నాడని గ్రహించి బ్రీత్ ఎనలైజర్ పరిక్ష నిర్వహించగా అతిగా మద్యం సేవించాడని తేలింది. పోలీసులు అతనిపై పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేశారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**

**ముషీరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచించారు. మంగళవారం ఫీవర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌళిక సదుపాయాలు, సమస్యలు అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ల్యాబ్ సిబ్బంది మరియు బ్లడ్ టెస్టింగ్ సిబ్బంది అరకొర సేవలతో నిలిచిపోతున్న సేవలపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కావాల్సి మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం ఓపీ బ్లాక్‌ను సందర్శించి, త్వరలోనే ఓపీ బ్లాక్ ప్రారంభోత్సవానికి తగిన చర్యలు తీసుకుంటామని, అదే విధంగా డయాగ్నస్టిక్ సెంటర్ ప్రతిపాదన కూడా చేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ఆసుప్రతి సిబ్బంది పాల్గొన్నారు.

## చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ పూజలు

**చార్మినార్,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ మంగళవారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని సందర్శించారు.భాగ్యలక్ష్మీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు పొందారు.అనంతరం ఆయన పాతబస్తీ హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్నమహంకాళీ మందిరాన్ని సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపారు.శ్రీ అక్కన్న మాదన్న మహంకాళీ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మందిరం కమిటి ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర బిసి కమిషన్ నూతన చైర్మన్‌గా నియమితులైన జి.నిరంజన్‌ను శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలతో సత్కరించారు.ఈ సందర్భంగా బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ తాను పాతబస్తీలో పుట్టి పెరిగానని,పాతనగరం అభివృద్ధి కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన భాద్యతను అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకెళ్తానని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్,రాజా రత్నం,పర్వతాల రాజేందర్,ఆర్.అశోక్ రెడ్డి,దినేష్ కుమార్,తిరుపతి చంద్రశేఖర్,శ్రీ అక్కన్నమాదన్న మహంకాళీ మందిరం కమిటి ప్రతినిధులు సతీష్ కుమార్,రామ్‌దేవ్ అగర్వాల్,జగదీష్ ప్రసాద్,ప్రభాకర్,శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం కమిటి ప్రతినిధులు ప్రవీణ్ కుమార్ గౌడ్,హంస రాజు,బిజెపి నాయకులు పొన్నా వెంకట రమణ,పాతనగర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీ రామమూర్తితో పాటు పలువురు పాల్గొన్నారు.అనంతరం నిరంజన్ నాంపల్లి యూసిఫియన్ షరీఫ్ బాబా దర్గాను సందర్శించారు.

## బంజారాహిల్స్‌లో పేకాటరాయుళ్ళు అరెస్ట్..

**పంజగుట్ట, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** గుట్టుచప్పుడు కాకుండా పేకాట శిబిరం నిర్వహిస్తున్న వ్యక్తులను బంజారాహిల్స్ పోలీసులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్‌బీటీనగర్‌లో ఓ ఇంటిలో గత కొంతకాలంగా పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయమైన సమాచారం అందింది. పోలీసులు ఆ ఇంటిపై దాడి చేయగా బాబూరావు, జగదీష్, నగేష్, రాజు అనే వ్యక్తులు పేకాట ఆడుతూ రెడ్‌హ్యాండెడ్‌గా పోలీసులకు పట్టుబడ్డారు.వీరి నుంచి 33,250 రూపాయల నగదుతో పాటు ఎసెల్‌ఫోన్‌లు ఎపోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసునమోదు చేసుకుని బంజారాహిల్స్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బాడీ బిల్డర్స్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి



విజేతలకు బహుమతులు అందచేస్తున్న ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ముఠా గోపాల్ తదితరులు

**ముషీరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బాడీ బిల్డర్స్‌ను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేసి చేస్తుందని రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలల చైర్మన్ పయ్యూమ్ ఖురేషి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. మంగళవారం ముషీరాబాద్ అయేషా ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ ఆమెచ్యూర్ బాడీ బిల్డర్ అండ్ ఫిట్‌నెస్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అల్ ఆహద్ ఎండీ అండ్ చైర్మన్ సయ్యద్ హకీం హుస్సేన్ సౌజన్యంతో సయ్యద్ హకీం హుస్సేన్ క్లాసిక్ 2024 పేరిట 38వ మిస్టర్ అండ్ మిసెస్ సౌత్ ఇండియా సెలక్షన్స్ ట్రైల్ ఓపెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ప్రోగ్రాం ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ బషీర్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 200 మంది బాడీ బిల్డర్స్ పాల్గొన్నారు. ఈ పోటీలు 70, 75, 80, 85, 90, 95 కేజీల క్యాటగిరీలు, మాస్టర్స్ 40, 50 సంవత్సరాల పైబడిన విభాగాలలో మెన్ ఫిజిక్ బిలో 173 సెంటీమీటర్లు, 173 పై సెంటీమీటర్ల విభాగం, దివ్యాంగుల విభాగం, ఉమెన్ విభాగాలలో ప్రథమ బహుమతి 5వేల రూపాయల నగదు, ద్వితీయ బహుమతి 3వేల రూపాయల నగదు, తృతీయ బహుమతి 2 నగదు తో పాటు మెడల్ సర్టిఫికెట్లను అనిల్‌కుమార్ యాదవ్, దానం నాగేందర్, ముఠా గోపాల్, పయ్యూమ్ ఖురేషి, సయ్యద్ వహీద్ హుస్సేన్‌లు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాడీ బిల్డర్స్‌ను ప్రోత్సహించే సంస్థలకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. యువత చెడు అలవాట్లకు లోను కాకుండా శరీర దారుఢ్యం పెంచుకోవటానికి ఇటువంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆమెచ్యూర్ బాడీ బిల్డర్ అండ్ ఫిట్‌నెస్ అసోసియేషన్ హైదరాబాద్ అధ్యక్షులు బెన్ని ఫ్రాన్సిస్, ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.సలీం, కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ ఏజాజ్ హుస్సేన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం.అరవిందకుమార్ యాదవ్, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, నాయకులు సయ్యద్ ముఖ్తార్‌హుస్సేన్, బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## మండపాల వద్ద కార్పొరేటర్ రజితరెడ్డి పూజలు



ఉప్పల్‌లో మండపాల వద్ద పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి, ఉప్పల శ్రీనివాస్‌గుప్త తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**
ఉప్పల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద మంగళవారం స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ఉప్పల్ రాఘవేంద్రనగర్ కాలనీ అసోసియేషన్, సాయిబాబా కాలనీలో కాంగ్రెస్ పార్టీ నేత జంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఆమె పూజలు నిర్వహించారు. ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటి కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాసగుప్త తదితరులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా చేసుకోవాలని, ఉత్సవాలకు ప్రభుత్వం నుంచి తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బూత్కూరి రాజుగౌడ్, తుమ్మల దేవిరెడ్డి, సల్ల ప్రభాకర్‌రెడ్డి, బొంగు రమేష్‌గౌడ్, కె.మనోహర్, వెంకటేష్, ఎస్.నవీన్, కె.శ్రీనివాస్, అశోక్‌గుప్త, ప్రమోద్, చింటూ, మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మమత, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ : బన్నాల గీత



చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**
తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ సేవలు అభినందనీయమని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం వార్డు కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం చాకలి ఐలమ్మ ఎంతో పోరాటం చేశారని, భూస్వాములను ఎదిరించి పెత్తందారులను తరిమికొట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, కె.జగన్, శ్రీనివాస్‌యాదవ్, రజక సంఘం నేతలు కె.శ్యామ్,రాజు,సాయికిరణ్, రాకేష్, శ్రీను, ప్రసాద్, శేఖర్ పాల్గొన్నారు.

## గుర్రంగూడ కాలనీల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6, 7 డివిజన్లకు సంబంధించిన గుర్రంగూడలో అభివృద్ధి పనులకు శ్రీకారం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార ్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రైమ్ ఫార్చ్యూన్, ఆదిత్యనగర్, వినాయకనగర్ కాలనీల్లో సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎఇఇ బిక్యా నాయక్, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, ఏదుళ్ళ ప్రతాప్‌రెడ్డి, కాలనీలవాసులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బతుకు పోరాట విప్లవానికి నాంది పలికిన ఐలమ్మ : అమ్జ బాలరాజ్



చాకలి అయిలమ్మకు నివాళులర్పిస్తున్న అమ్జ బాలరాజ్

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**
తెలంగాణలో పెత్తందార్లకు వ్యతిరేకంగా బతుకు పోరాట విప్లవం చేసిన మహనీయురాలు చాకలి అయిలమ్మ అని రంగారెడ్డి జిల్లా రజక సంఘం నాయకుడు అమ్జ బాలరాజ్ కొనియాడారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ గ్రామంలో మంగళవారం ధీర మహిళ చాకలి అయిలమ్మ వర్ధంతిని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజ్ రజక సంఘం వారితో కలిసి అయిలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాకలి అయిలమ్మ పోరాటం ఎంతో మంది బడుగు, బలహీన వర్గాల్లో చైతన్యాన్ని రగిల్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ రజకులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.



సరూర్‌నగర్ డివిజన్లో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ ఎంపీని శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.(ఎల్.బి.నగర్, ప్రభాతవార్త)

## మంత్రాల చెరువు కట్టపై నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న మీర్‌పేట్ మేయర్ దుర్గ

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**
మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువు కట్టపై గణేష్ నిమజ్జనాలను పురస్కరించుకొని కార్పొరేషన్ సాధారణ నిధులతో ఏర్పాటు చేసిన క్రేన్‌ను స్థానిక మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పలువురు కార్పొరేటర్లు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మీర్‌పేట్ శాఖ నాయకులతో కలిసి చెరువును సందర్శించిన ఆమె కట్టపై జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ జ్ఞానేశ్వర్, ఇన్స్‌పెక్టర్ కీసర నాగరాజు, డిఇఇ వెంకన్న, ఎఇఇ శ్రీనివాసులు, కార్పొరేటర్లు ఇంద్రావత్ రవినాయక్, ముత్తంగి కరుణానిధి, రాత్లావత్ నీలా రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాదర్‌గుల్‌లో కిశోర బాలికల పోషణ మాసోత్సవాలు



అవగాహన కల్పిస్తున్న డిడబ్ల్యూఓ పద్మజ రమణ

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు సంబంధించిన పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డిడబ్ల్యూఓ పద్మజ రమణ మాట్లాడుతూ కిశోర బాలికల ఆరోగ్య సంరక్షణ, తీసుకోవాల్సిన పోషక ఆహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కారొ్పరేటర్లు తోట శ్రీధర్‌రెడ్డి, గూడెపు ఇంద్రసేన, ఐసిడిఎస్ సిడిపిఓ రేణుక, సూపర్‌వైజర్ జ్ఞానకుమారి, పోషణ అభియాన్ శ్రీనివాస్, అంగన్‌వాడి టీచర్లు, చిన్నారులు, వారి తల్లులు పాల్గొన్నారు.

## భారీ గణనాధుడికి పూజలు నిర్వహించిన ఎల్‌బినగర్ డిసిపి ప్రవీణ్ కుమార్



గణనాధుడికి పూజలు నిర్వహిస్తున్న డిసిపి ప్రవీణ్‌కుమార్

**వనస్థలిపురం, సెప్టెంబర్10 ప్రభాతవార్త:**
బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయనగర్‌లో శ్రీబాలగంగాధర్‌తిలక్ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో నెలకొల్పిన భారీ గణనాధుడికి ఎల్‌బినగర్ డిసిపి ప్రవీణ్‌కుమార్ విచ్చేసి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో గణనాధుడికి పూజలు జరుపుకుని శుఖ సంతోషాలతో ఉండాలన్నారు. నిర్వాహకులు అయినాల వినయ్‌పటేల్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 11న మహాహారతి కార్యక్రమం సాయంత్రం 7 గంటలకు నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో మహాహారతి పూజ కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఇన్స్పెక్టర్ అశోక్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి : రాగుల



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ రాగుల

**వనస్థలిపురం, సెప్టెంబర్10 ప్రభాతవార్త:**
వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి మంగళవారం ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్‌పాటిల్‌ను జోనల్ కార్యాలయంలో కలిసి డివిజన్‌లోని వివిధ కాలనిలలో నెలకొన్న వీధిదీపాలు, డ్రైనేజీ, రోడ్లు తదితర అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. దశల వారీగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామన్నాని జోనల్‌కమిషనర్ తెలినట్లు కార్పొరేటర్ తెలిపారు. వివిధ కాలనీల ప్రతినిధులు హరీంధర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, యాదవరెడ్డి, నవీన్, సతీష్ ,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



రామంతాపూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు



చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**
ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామంతాపూర్ దోభిఘాట్ వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ వర్ధంతి వేడుకలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ సేవలు అభినందనీయమన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఆమె ఎంతో పోరాటం చేశారని కొనియాడారు. తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి ఆమె చాటి చెప్పారని గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షుడు బొడ్డుపల్లి రవి, అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి దానయ్య, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి భీమేష్, ప్రసాద్; విజయ్‌కుమార్, జిత్తు, ఒయు రాజేష్, ఆనంద్, కృష్ణ, ఎం.లింగం, కోశాధికారి శంభులింగం, కార్యదర్శి బిక్షపతి, రాజేష్, బిఆర్ఎస్ సీనియర్ నేతలు సర్వబాబు యాదవ్, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, సూరం శంకర్, చాంద్‌పాషా, బోసాని పవన్, కె.ఎన్.చారి, బుర్ర మహేందర్, మనీష్, ఆలే రమేష్, లక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పటిష్టం : దేప



మహేష్‌కుమార్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛాన్నిఅందజేస్తున్న దేవ భాస్కర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ నియామకం హర్షనీయమని టీపీసీసీ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షునిగా మహేష్‌కుమార్‌గౌడ్ నియామకం అయిన సందర్భంగా భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ అధ్యక్షున్ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మహేష్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, తలాటీ రమేష్‌నేత, బండి మధుసూదన్ రావు, నల్లెంకి ధనరాజ్‌గౌడ్, బొక్క జంగారెడ్డి, పగిళ్ల భూపాల్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌యాదవ్, శేఖర్‌ముదిరాజ్, కళ్యాణ్‌యాదవ్, యాదవ్‌రెడ్డి, సురేందర్, మహమ్మద్, గోవర్ధన్‌రెడ్డి, హైమద్, సంతోష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణపతికి ఎల్బీనగర్ ఏసిపి ప్రత్యేక పూజలు



గణపతి పూజలో పాల్గొన్న ఏసీబీ కృష్ణయ్య, చిలుక ఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**
విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని వాసవి కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో మహా గణపతి 37వ నవరాత్రి మహోత్సవాలలో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య దంపతులు, చైతన్యపురి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపం వద్ద జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్త, ప్రధానకార్యదర్శి ఐత అంజయ్యగుప్తా, కోశాధికారి కృష్ణయ్య, అష్టలక్ష్మి దేవాలయ అక్షయ ట్రస్ట్ సెక్రటరీ సుధాకర్‌గుప్తా, గౌరిశెట్టి అరుణ్, కమిటీ సభ్యులు గౌరీ శంకర్, వనమా సుదర్శన్, తమ్మన్న శ్రీధర్, మాలే అనిల్, ఒరుగంటి వెంకటేశ్వర్లు, గ్రంథి రమేష్, గందే శ్రీకాంత్, రాంకిషన్, కృష్ణమూర్తి, హనుమంత్‌రెడ్డి, మేఘమాల, సుజాత, లక్ష్మీ, భ్రమరాంబా, లావణ్య, అరుణ, వనజ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో మండపాల వద్ద ఎంపి ఈటల పూజలు



ఉప్పల్‌లో వినాయక మండపాల వద్ద పూజలు నిర్వహిస్తున్న మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ తదితరులు



వినాయక మండపాల వద్ద పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్లు శ్రీవాణి, చేతన తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**
ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని వినాయక మండపాల వద్ద మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ తదితరులతో కలిసి పలు ప్రాంతాల్లోని మండపాలను సందర్శించారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఎంపి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ ప్రెస్ క్లబ్ శాశ్వత భవనం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన సహకారం ఉంటుందన్నారు. అనంతరం పలు మండపాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు మహంకాళి లక్ష్మణ్, గొరిగె కృష్ణ, రావుల బాలకృష్ణగౌడ్, శామీర్‌పేట ధర్మారెడ్డి, గోనె అంజయ్య, గోనె శ్రీకాంత్, స్వామి యాదవ్, రాము యాదవ్, విజయేందర్‌రెడ్డి, పలువురు భాగ్యనగర్ ఉత్సవ సమితి నేతలు, జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాల గురించి విద్యార్థులకు అవగాహన : రమేష్



హరిహర క్షేత్రంలో కళావైభవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**మలక్‌పేట ,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** సంస్కృతి, సంప్రదాయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని శ్రీహరిహర క్షేత్రం దేవాలయం చైర్మన్ సూగురు రమేష్ పేర్కొన్నారు. మలక్ పేట లోని శ్రీ హరి హర క్షేత్రంలో కళావైభవం సాంస్కృతిక కార్యక్రమం ప్రారంభించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా మొదటి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువులు కాసుల గాయత్రీ దేవి, బాసాని పారిజాత రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులు శ్లోకములు, పద్యాలు, పాటలు ఆలపించి అందర్నీ అలరించారు. అనంతరం దేవాలయ చైర్మన్ సుగూరు రమేష్ మాట్లాడుతూ ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించి పిల్లలలో హిందూ ధర్మ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రతి ఆదివారం దేవాలయంలో చిన్నారులకు కళావైభవం పేరుతో మన వేదాలు, ఉపనిషత్తులు, పురాణ కథలు, సాంస్కృతి, సంప్రదాయాల గురించి బోధిస్తూ వాటి విశిష్టత గురించి వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో మార్తాండ రావు, ఆలయ అర్చకులు కాసుల చంద్రశేఖర శర్మ, మంగళగిరి శ్రీనివాసచార్యులు, సభ్యులు శెట్టి విజయకుమార్, వనం సత్యేందర్, రమేష్, రేణు అగర్వాల్ పాల్గొన్నారు.

# ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి : చౌకి రవికుమార్



సాయి గణేష్ గ్రంధాలయం గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజ నిర్వహిస్తున్న చౌకి రవికుమార్ తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**
ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని మలక్ పేట ఉత్సవాల కమిటీ చైర్మన్ చౌకి రవికుమార్ పేర్కొన్నారు. ఓల్డ్ మలక్ పేట సాయి గణేష్ గ్రంధాలయం వద్ద ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహానికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రేటర్ కార్యదర్శి చౌకి రాజు, నిర్వాహకులు ప్రశాంత్, చౌకి రాజేష్ ,జాన్, సాయి కాంత్, సాయికిరణ్ దయా సాయి, సుమన్ కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



కమల్ నగర్ గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దర్శనం రామస్వామి

### కమల్ నగర్ లో దర్శనం రామస్వామి ఆధ్వర్యంలో...

చాదర్ ఘాట్ కమల్ నగర్ బస్తి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద కమల్ నగర్ బస్తీ అధ్యక్షుడు దర్శనం రామస్వామి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.



జ్ఞాన్‌దీప్ టవర్స్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చైర్మన్ జగన్నాథరెడ్డి తదితరులు

### మూసారంబాగ్ జ్ఞాన్ దీప్ టవర్స్ వద్ద...

మూసారంబాగ్ జ్ఞాన్ దీప్ టవర్స్ వద్ద మూసారంబాగ్ జ్ఞాన్ దీప్ టవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జగన్నాథ్ రెడ్డి , రవీందర్ రాఘవేంద్ర, విశ్వనాథ్, శ్రీనివాస్, కుమార్ ,సురేష్, రాజేందర్ రెడ్డి, హరినాథ్, ఫణి, లక్ష్మణ్ ,భరత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.